

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,20 జులై 2025

8 పేజీలు


### రూ.20 వేలు లంచం తీసుకుంటూ

# పట్టుపడ్డ సబ్ ట్రెజరీ ఉద్యోగి

**- ఏసీబీకి దొరికిన సీనియర్ అకౌంటెంట్ హనుమంతరావు**



**కైకలూరు,మేజర్‌న్యూస్** : సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఆకస్మికంగా ఏసీబీ దాడులు జరిగాయి.ఎసిబి అధికారులు వివరాలు మేరకు కైకలూరు పట్టణానికి చెందిన 69 సంవత్సరాల షేక్ అబ్దుల్ సుభాని రెవిన్యూ శాఖలో అటెండర్‌గా విధులు నిర్వహించేవారు. 2016లో రిటైర్డ్ అయ్యారు. వివిధ కారణాల వలన పెన్షన్ ఖరారు కాకపోవడంతో 9సంవత్సరాలుగా పెన్షన్ ప్రాసెస్ జరుగుతూ మూడు నెలల క్రితం ఏలూరు ట్రెజరీ కార్యాలయం నుండి కైకలూరు సబ్ ట్రెజరీ ఆఫీస్‌కు పెన్షన్, గ్రాట్యూటీ అనే రెండు బిల్లులను ప్రాసెస్ చేయాలని రావడం జరిగింది. దీంతో ఫిర్యాదు షేక్ సుభాని కైకలూరు సబ్ ట్రెజరీ సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న కె.హను మంతరావును కలవగా ఫైల్ చెక్ చేసి రూ.33లక్షలకు గాను సుమారు 2 పర్సంటేజ్ అనగా రూ.66 వేలు ఇస్తే బిల్లు చేస్తామని డిమాండ్ చేయడంతో ఫిర్యాదుచివరికిరూ.55వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. మొదట విడతగా జూన్ 27వ తేదీన రూ 10 వేలు అందజేయడంతో ఈనెల రెండవ తేదీ అనగా రూ.26 లక్షలు బిల్ మంజూరు చేసి సుభాని ఖాతాలో ట్రాన్స్ఫర్‌చేయడం జరిగింది. ఫిర్యాదు సుభాని ఇదేంటిఇంకారూ.6లక్షలు పెండింగ్ ఉంచారని హనుమంతరావును అడుగుగా మిగిలిన రూ.45 వేల్లో ఇంకో రూ 20 వేలు ముందుగా ఇస్తే బిల్లు చేస్తామని డిమాండ్ చేయడంతో చేసేదేమీ లేక రూ 20 వేలు ఇస్తానని మిగిలినవి పని పూర్తయ్యాక ఇవ్వమనడంతో ఒప్పందం

- తరువాయి 2లో..

### రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం

# కూటమి ప్రభుత్వం కృషి

**- సుపరిపాలనలో తొలి అడుగులో మంత్రి గుమ్మడి సంధ్యారాణి**





**కోయిలగూడెం,మేజర్‌న్యూస్** : రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వం లో అహర్నిశలు కృషి చేస్తున్నదని,రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలబెట్టాలని చంద్రబాబుకృషి చేస్తున్నా రని మహిళా,శిశు సంక్షేమ,గిజన అభివృద్ధి శాఖల మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. సుపరిపాలన లో తొలిఅడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శనివారం మంత్రి కొయ్యల గూడెంలోని ఏకలవ్య కాలనీలో నిర్వహించారు. కూటమి నాయకులు కార్యకర్తలతో కాలనీలోని వీధుల్లో నడుస్తూ కొందరు ఇళ్లకు వెళ్లి అక్కడ మహిళలను కలిసి సుపరిపాలన కరపత్రాలను వారికి అందించారు.ప్రభుత్వం ఏడాది కాలంలో పేదలకు అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల ను ఆమె వారికి చెప్పారు. ప్రభుత్వానికి ఎల్లప్పుడూ అండగా ఉండి ఆశీర్వదించాలని మంత్రి మించి ఇంటికి కోరారుఅనంతరం కాలనీలో ఎక్కడ విగ్రహం వద్ద ఏకలవ్య విగ్రహం వద్ద జరిగిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పారేపల్లి నరేష్ ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించారు.జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆప్కాబ్ చైర్మన్ అధ్యక్షుడు

- తరువాయి 2లో..

# ప్లాస్టిక్ రహితంగా ప.గో.జిల్లా

**– రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సూర్యకుమారి**





**తణుకు,మేజర్‌న్యూస్** : ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా ప్రత్యేక అధికారి ఏ.సూర్యకుమారి,జిల్లా కలెక్టర్ శ్రీమతి చదలవాడ నాగరాణి తణుకు మాంటిసోరి హై స్కూల్, జూనియర్‌కాలేజ్‌లనందు ఏర్పాటుచేసిన ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొందిద్దాం' అనే కార్యక్రమంలో పాల్గొని,సైన్స్ స్వేర్ ప్రదర్శనను తిలకించి, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. తొలుత జిల్లా ప్రత్యేక

- తరువాయి 2లో..

### పారిశుద్ధ్యంలో ఏలూరు జిల్లాను

# ప్రధమ స్ధానంలో నిలపాలి

**- చేబ్రోలులో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే**





**ఉంగుటూరు,మేజర్‌న్యూస్** : ఏలూరు జిల్లాను రాష్ట్రం లోనే స్వచ్ఛ ఏలూరుగా ప్రధమస్థానంలో నిలిపేందుకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సహకరించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. ఉంగుటూరు మండలం చేబ్రోలులోని చెత్త నుండి సంపద సృష్టి కేంద్రంలో శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజుతో కలిసి

- తరువాయి 2లో..

# చెరువులా మారిన పాలకొల్లు బస్టాండ్

**నరకం చూసిన ప్రయాణికులు .. వర్షం పడినప్పుడల్లా ఇదే తంతు**


**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లులో శనివారం భారీవర్షం కురవడంతో సాయంత్రం 6గంటలకు జనజీవనానికి పూర్తిగా అంతరాయం ఏర్పడింది. బస్టాండు పూర్తిగా నీటితో నిండిపోయి చెరువులా మారింది.మహిళా ప్రయాణికులు చాలా ఇబ్బంది పడ్డారు. రోడ్డు,డ్రైనేజీ కలిసిపోవడంతో కొందరైతే గోతుల్లో పడి గాయపడ్డారని సమాచారం. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో తరచూ వర్షాలకు ఈవిధంగా ఆర్టీసీ బస్టాండ్

- తరువాయి 2లో..





# సీఎం ఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ



**భీమవరం,మేజర్‌న్యూస్** :నరసాపురం పార్లమెంట్ పరిధిలో వైద్యపరంగా ఇబ్బందిపడే కుటుంబాలకు అండగా నిలిచి ప్రభుత్వ పరంగా పూర్తిసహాయ సహకారాలు అందజేస్తామని కేంద్ర ఉక్కుభారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. శనివారం సాయంత్రం బిజెపి నరసాపురం పార్లమెంట్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు కేంద్రమంత్రి వర్మ కార్యాలయం ద్వారా దరఖాస్తు చేసుకున్న నాలుగు కుటుంబాలకు మంజూరైన 4 లక్షల 70 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వర్మ లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యపరంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఆయుష్మాన్ భారత్ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, దాంతోపాటు సీఎం రిలీఫ్ ఫండ్, పీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కూడా బాధిత కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు తమ కార్యాలయంద్వారా సహకారం అందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహితంగా ప.గో.జిల్లా

**మొదటిపేజి తరువాయి**

అధికారి విద్యార్థులతో మాట్లాడుతూ మీరు లంచ్ బాక్స్, వాటర్ బాటిల్ ప్లాస్టిక్ వివాడుతున్నారా లేదా ప్రత్యామ్నాయ వస్తువులు వాడుతున్నారా అని విద్యార్థులను ప్రశ్నించారు. రేపటినుండి ప్రతి ఒక్కరు స్టీల్ లంచ్ బాక్స్, స్టీల్ వాటర్ బాటిల్స్ ను తప్పక వినియోగించాలని పిల్లలచే ప్రమాణం చేయించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి ఏ.సూర్యకుమారి మాట్లాడుతూ మానవాళి మనుగడకు ప్లాస్టిక్ ను నిర్మూలించడం ఎంతో ముఖ్యం అన్నారు. ప్రధానంగా సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను వాడడం ఆపి జూట్ బ్యాగులను వినియోగించాలన్నారు. ప్రతి ఒక్కరూ షాపింగ్ కు వెళ్ళినప్పుడు ప్లాస్టిక్ కవర్ల బదులు జూట్ బ్యాగ్ లను వాడాలన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్లాస్టిక్ కారణంగా పెద్ద ఎత్తున వాతావరణ కాలుష్యం జరుగుతుందన్నారు. తోపుడు బండ్ల వ్యాపారులు మొదలు పెద్ద పెద్ద షాపులు, సూపర్ మార్కెట్లు. మొదలైన వ్యాపారులు ప్లాస్టిక్ కు బదులు జూట్ బ్యాగులు, క్లోత్ బ్యాగులను వినియోగదారులకు ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన – జూట్ బ్యాగులు, స్టీల్ వాటర్ బాటిల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహనకల్పించాలన్నారు.

చివరిగాప్లాస్టిక్ ప్రత్యామ్నా యాలపై ప్రదర్శనలో విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్,తహసిల్దార్ డి.వి.ఎస్.ఎస్ అశోక్ వర్మ, ఐసిడిఎస్ పిడి డి.శ్రీలక్ష్మీ, ఎంపీడీవో లోహిత్ సాగర్, పాఠశాల హెచ్ఎం ఎస్.లక్ష్మి, ప్రిన్సిపాల్ ఏ.జ్ఞాన మంజరి, డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు, స్థానిక నాయకులు పరిమి వెంకన్న బాబు, బసవ రామకృష్ణ, మంతిరావు బాబు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రతినెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం కాకినాడ కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు.. కలెక్టరేట్ ఆవరణలో ఉన్న వికాస, పౌరసరఫరాలు, డ్వామా ప్రణాళిక శాఖల అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు, సిబ్బందితో కలిసి కలెక్టరేట్ ఆవరణంలోని పరిసరాలను శుభ్రం చేసి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామంటూ మానవహారం నిర్వహించారు. అనంతరం డీఆర్వో వెంకటరావు అందరి చేతస్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, సీపీవో పీ.త్రినాథ్, వికాస పీడీ కె.లచ్చారావు, కలెక్టరేట్ ఏవో ఎస్. రామ్మోహన్ వివిధ విభాగాల అధిపతులు, పౌరసరఫరాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి గోదావరిలో స్నానం చేస్తూ యువకుడు గల్లంతు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి దర్శనార్థం వచ్చిన ఒక యువకుడు గోదావరిలో స్నానం చేస్తూ గల్లంతయ్యాడు. వివరాలు ప్రకారం ఖమ్మం జిల్లా వెన్సూరు మండలం లచ్చన్నగూడెంకు చెందిన పామర్తి దినేష్ అనే యువకుడు తోటి స్నేహితులతో కలిసి వచ్చి కేశఖండనశాల ఎదురుగా ఉన్న గౌతమీ గోదావరిలో స్నానం చేస్తున్నాడు. ఇంతలో కాలుజారి గల్లంతయ్యాడు. విషయం తెలిసిన వెంటనే ఆర్టిఎఫ్ బృందం గాలింపు చర్యలు చేపట్టింది. సాయంత్రం వరకు ఎటువంటి ఆచూకీ లభ్యం కాలేదు. సంఘటన ప్రాంతాన్ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, తాసిల్దార్ టి.రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకట్ రామన్, ఈవో నల్లం సూర్య చక్రధర్ రావు, సీఐ విద్యాసాగర్, ఎస్ఐ ఎస్.రాము పరిశీలించారు. దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ

**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం కావడంతోఘనంగా ప్రాకార సేవ నిర్వహించారు. ముందుగా అర్చకులు శ్రీసత్యదేవుడు,అనంతలక్ష్మి అమ్మవార్ల ఉత్సవమూర్తులను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి వేద పండితుల మంత్రోచ్ఛరణ, భక్తుల నామస్మరణతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఈ ప్రాకార సేవా కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అర్చకులు, దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు దంపతులు, ఆలయ సూపరిండెంట్‌లు మరియు దేవస్థానం సిబ్బంది, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

### – కాలుష్య నివారణపై అవగాహన కార్యక్రమం

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** పారిశుద్ధ్యాన్ని మెరుగుపర చాలంటే మండలంలోని గ్రామాల్లో ప్లాస్టిక్, పాలిథీన్ వాడకాన్ని తగ్గించడం ఎంతైనా అవసరమని, ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణే పల్లెల్లో స్వచ్ఛత సాధనకు మార్గమని ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్.వెంకట్ రామన్ అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్లాస్టిక్ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని, సమాజంలోని ప్రతి వ్యక్తిలోనూ ఈ విషయమై చైతన్యం పెరగాలని సూచించారు పాఠశాల విద్యార్థులు, ప్రజలతో కలిసి ప్లాస్టిక్ ముక్త సమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం "ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం" నినాదంతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో కలిసి మానవహారం ఏర్పాటు చేసి ప్రజల్లో జాగృతి కలిగించారు పర్యావరణ పరిరక్షణలో భాగంగా, ఆత్రేయపురం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ ప్రజలు, దుకాణదారులు మరియు ఇతర చిన్న స్థాయి వ్యాపారస్తులందరికీ గ్రామ పంచాయతీ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం విధించబడినది అని, ఈ నిషేధం ప్రకారం, గ్రామములలో కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు మొదలైన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగం, అమ్మకం మరియు కొనుగోలు పూర్తిగా నిషేధిం చబడినవి అని నోటీసు జారీ చేసారు. ఎవరైనా ఈ నిబంధనలను అతిక్రమించిన పక్షంలో వారికి జరిమానా విధించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ డి.చిన్న అబ్బులు కార్యదర్శి, లు ఆర్.ఎస్.ఎస్.వి.ప్రసాద్, షేక్ షమీర్ వల్లీ, ఎపిఐ, సి.హెచ్.విజయ రెడ్డి, సచివాలయ సిబ్బంది విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి

**మొదటిపేజి తరువాయి**

గన్ని వీరాంజనేయులు పోలవరం నియోజకవర్గ దేశం టిడిపి కన్వీనర్,ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు వేదికపై ఆశీనులయ్యారు.ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ తల్లికి వందనం పేరుతో చిన్నారుల చదువుకు ఆర్థికసహాయాన్ని చంద్రబాబు అందించారని,రైతుల భూములను ఆక్రమించుకోవాలని దురాలోచనతో జగన్ ప్రభుత్వం తెచ్చిన భూసర్వే జీవోను రద్దు చేశారని అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్నిఐటీడీఏలకు ఐఏఎస్ అధికారులను నియమించి వాటి పనితీరును గిరిజన అభివృద్ధిని గాడిన పెట్టడం జరిగిందని మంత్రి అన్నారు .ఉపాధి హామీ పనులకు సంబంధించి నిధులు చింతించనవసరం లేదని, నిధులు పంచాయతీలకు త్వరలోనే వస్తాయని కార్మికులకు చెల్లింపులకు సమస్య ఉండదని మంత్రి చెప్పారు.సంవత్సర కాలంలోనే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్ ప్రభుత్వ మంజూరు చేసిందని చెప్పారు. మహిళలు రైతులు అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉండి చంద్రబాబు నాయుడుకి మద్దతుగా ఉండాలని కోరారు.

**రూ.1300 కోట్లతో గిరిజన ప్రాంతాల రోడ్ల అభివృద్ధి –**అనంతరం మంత్రి సంధ్యారాణి పాత్రికేయులతో మాట్లాడుతూ 1300 కోట్ల రూపాయలతో ఏజెన్సీ గ్రామాల్లో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు మంత్రి సంధ్యారాణి తెలిపారు. గిరిజన ప్రాంతాలలో రోడ్లు, భవనాల అభివృద్ధికి మొత్తం రూ.2500 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్,తెలుగు మహిళ జిల్లా నాయకురాలు గంగిరెడ్ల మేఘాలాదేవి,ఏకలవ్య సంఘం అధ్యక్షులు రామారావు,పోలవరం మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు పారేపల్లి రామారావు,కూటమిలోని పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు. ఉదయం 10:30 గంటలకు కొయ్యలగూడెం వచ్చిన మంత్రికి మహిళా శిశు డైరెక్టర్ సంక్షేమ రీజినల్ డైరెక్టర్ బాల సుజాత రాణి,ఐటీడీఏ వివిధ శాఖ అధికారులు కూటమి నాయకులు స్వాగతం పలికారు.అనంతరం మంత్రి ఏకలవ్య కాలనీ చేరుకున్నారు. 12 గంటలకు మధ్యాహ్నం 12:30 గంటల వరకు కొనసాగాయి.

## రూ.20 వేలు లంచం తీసుకుంటూ పట్టుపడ్డ సబ్ ట్రెజరీ ఉద్యోగి

**మొదటిపేజి తరువాయి**

కుదుర్చుకుని ఫిర్యాదు సుభాని ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో ఏసీబీ అధికారులు పథకం ప్రకారం శనివారం దాడి చేయగా ట్రెజరీ సీనియర్ అకౌంటెంట్ రూ 20 వేలు లంచం తీసుకుంటుండగా కె.హనుమంతరావు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా ఏసీబీ ఏలూరు డి.ఎస్.పి వి సుబ్బరాజు మాట్లాడుతూ కైకలూరు పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాలని కోరారు.

## పారిశుద్ధ్యంలో ఏలూరు జిల్లాను ప్రధమ స్థానంలో నిలపాలి

**మొదటిపేజి తరువాయి**

కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజలతో గ్రామాలను పరిశుద్ధ్యంగా ఉంచుతామని, సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కాఫీ విత్ క్లాప్ మిత్రాస్' కార్యక్రమంలో క్లాప్ మిత్ర లతో కాఫీ తాగారు. క్లాప్ మిత్రలను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా పాల్గొన్న కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సంపూర్ణ పారిశుధ్యం, ప్లాస్టిక్ వినియోగం నిషేధంపై ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు నిర్వహించినా ప్రజలు అది చేతల్లో చూపినప్పుడే సాధ్యమవుతుందన్నారు. చేబ్రోలు గ్రామాన్ని దత్తత్త తీసుకుంటా కలెక్టర్ చేబ్రోలు గ్రామాన్ని తాను దత్తత తీసుకుంటున్నాని, గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి దేశంలోని ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దుతానని కలెక్టర్ చెప్పారు. చేబ్రోలు గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు అన్ని కల్పిస్తానన్నారు.శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ చేబ్రోలు గ్రామం జాతీయ స్థాయిలో ఉత్తమ పారిశుద్ధ్య గ్రామంగా అవార్డు అందుకోవడం అభినందించదగిన విషయమన్నారు.చేబ్రోలుకు సుప్రీమ్ లోకల్ ట్రైనింగ్ సెంటర్ మంజూరు కావడం కూడా అభినందించదగిన విషయమన్నారు.ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు,పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం చెత్త నుండి సంపద కేంద్రంలో కలెక్టర్,ఎమ్మెల్యే మొక్కలను నాటారు. అనంతరం కంపోస్ట్ ఎరువుల తయారీని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్విని,ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుని దుశ్శాలువాతోసత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కె. అనురాధ, తహసీల్దార్ పూర్ణ ప్రసాద్, ఎంపిడిఓ,పంచాయతీ సర్పంచ్ శ్రీనివాస్,సర్పంచ్ లక్ష్మి సునీత, ఉప సర్పంచ్ దుర్గ భవాని, ప్రభృతులు పాల్గొన్నారు.

## చెరువులా మారిన పాలకొల్లు బస్టాండ్

**మొదటిపేజి తరువాయి**

నీట మునిగిపోవడంతో ఆప్రాంత వ్యాపారులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా ఈసమస్యకుపరిష్కారంఆలోచించాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

## వెంకన్న సన్నిధిలో శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : ప్రసిద్ధపుణ్యక్షేత్రంవాడపల్లి వెంకటేశ్వరస్వామివారిని శనివారం బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు దంపతులు, మాజీ జాతీయ బీసీకమిషన్ సభ్యులు ఆచారి దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఈవో, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్‌రావు స్వాగతంపలికారు. ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించిస్వామివారి తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కోనసీమ తిరుమల, ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తెలుగు ప్రజలంతా ఏడువారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అంటూ సుమారు లక్ష మంది భక్తులు బారులు తీరి స్వామివారి దర్శనం చేసుకోవడం చాలా అద్భుతమని,కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా స్వామి వారు ప్రసిద్ధిగాంచారని ఈరోజు స్వామివారిని దర్శించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నారని తెలిపారు.

# స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం

పాల్గొన్న ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, కూటమినేతలు




**పోలవరం,మేజర్‌న్యూస్:**పోలవరం మండలంలో ప్రతినెల మూడవ శనివారం ప్లాస్టిక్ నిషేధంపై నిర్వహించే "స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమంలోఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడడం వల్ల ప్రజలకు వచ్చే నష్టాలపై అవగాహన ఉండాలన్నారు. ప్లాస్టిక్ వాడడంతో పర్యావరణానికి ముప్పుతో పాటు క్యాన్సర్ మహమారి వస్తుందన్నారు. మాలిన్యానికి చెక్ పెట్టి, పునర్వినియోగ సంచుల వాడకాన్ని ప్రోత్సహించడమే మన భవిష్యత్ తరాలకు ఇచ్చే గొప్ప బహుమతి అని తెలిపారు. ప్రతి ఒక్కరిని చైతన్యపరచి ప్లాస్టిక్ రహిత జీవితాన్ని ఆచరణలో పెట్టే వరకు ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, సామాజిక సంస్థలు సమిష్టిగా ముందుకు సాగాలి. ప్లాస్టిక్ వినియోగాన్ని తక్షణం నిలిపివేసి పర్యావరణహితం కలిగిన ప్రత్యామ్నాయాలను స్వీకరించాలి అని పిలుపునిచ్చారు. అదేవిధంగా, "స్వచ్ఛతలో ముందున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను నిలబెట్టడమే మన లక్ష్యం" అని ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, తహసిల్దార్ సాయి రాజు, ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు. మండల పరిషత్ అధికారులు,రెవెన్యూ సిబ్బంది,వెలుగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ..నేను నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తానని నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని ఈరోజు పరిశుభ్రత గురించి నేను వేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ ఈరోజు నుండి నా తోటి వారికి కూడా , స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రత్యామ్నాయాల వినియోగంపై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ను తీర్చిదిద్దేటట్లు నావంతు కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నాను అని అందరూ ప్రతిజ్ఞ చేశారు.

## సబ్ జైలును సందర్శించిన న్యాయమూర్తి వరలక్ష్మి



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్. వరలక్ష్మి శనివారం స్థానిక ఉప కారాగారాన్ని తనిఖీ చేశారు జైల్ ముద్దాయిలకు సంభందిత పోలీస్ వారి నుండి తదుపరి వాయిదాలు తెలుస్తున్నది లేనిదీ, , ఉచిత న్యాయ సలహాదారు లు పనితీరును, ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుల పనితీరును సబ్ జైల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. నిందితుల కేసు వివరాలు, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు, అనారోగ్యంగా ఉన్న వారికి అందించే వైద్య సదుపాయాలు తదితర విషయాలను ముద్దాయిలకు అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సలహాదారులు జైల్ ముద్దాయిలకు అందించే న్యాయ సహాయం పై ఆరా తీశారు. జైల్ ప్రాంగణంలో ఉన్న ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని తెలిపారు. జైల్ ముద్దాయిలకు నియమించబడిన ఉచిత న్యాయ సలహాదారులందరూ భాధ్యతగా పని చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఉప కారాగారం పర్యవేక్షణాధికారి టి.అప్పారావు, జైల్ సిబ్బంది, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ డి.చాముండేశ్వరి,జైల్ విజిటింగ్ లాయర్, వెంకటేశ్వరరావు, జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తకు నివాళులర్పించిన విప్ నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 7వ వార్డుకి చెందిన నిస్వార్థ జనసైనికుడు లంక అప్పారావు అకాల మరణం చెందారు. ఆయన భౌతిక గాయానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పరామర్శించారు. ఈసందర్భంగా నాయకర్ లంక అప్పారావు సేవలను స్మరించుకున్నారు. పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత, సేవా భావం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అన్ని విధాలా పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు,జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాతను చూసి గర్వపడాలి

టీడిపి మండల అధ్యక్షులు మామిడి శెట్టి పెద్దిరాజు



**యలమంచిలి,మేజర్‌న్యూస్:** అభివృద్ధి ప్రదాత రాష్ట్ర జలవనుల అభివృద్ధిశాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడును చూసి గర్వపడాలే తప్ప ఈర్ష్య పడరాదని యలమంచిలి టిడిపి మండల అధ్య క్షులు మామిడి శెట్టి పెద్దిరాజు అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు . ఇటీవల వైసిపి మీటింగ్‌లో యడ్ల తాతాజీ రాష్ట్ర మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదని పేర్కొన్నారు. ఎక్కడో మారుమూల గ్రామంలో ఆగర్రిపాలెంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి,ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వం కలిగిన ఆయన అనతి కాలంలోనే రాష్ట్ర మంత్రి అయ్యారన్నారు. ఒక రైతు బిడ్డగా ప్రజలు, రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా పాలకొల్లు నియోజకవర్గాన్ని ప్రగతి పథకంలో పరుగులు పెట్టిస్తున్నా న్నారు. మంత్రి నిమ్మల కష్టాన్ని గుర్తించి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతోనే పాలకొల్లు నియోజకవర్గ ప్రజలు 2014లో 6వేలు, 2019లో 18వేలు, 2024లో 70వేలు మెజార్టీతో గెలిపించి విజయదంఖ మోగించారన్నారు. నిరంతరం శ్రమించి పేద ప్రజలు,బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతారనే ఉద్దేశంతోనే ప్రజలంతా ఆయనకు పట్టం గట్టారన్నారు. ఎన్నడూ కనివినీ ఎరుగని రీతిలో కోట్లాది రూపాయలు నిధులు తెచ్చి పాలకొల్లు నియోజకవర్గంను అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. నియోజకవర్గం ను రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు మంత్రి అహర్నిశలు శ్రమిస్తుంటే వైసిపి నేతలు ఆయన పై అవాకులు చవాకులు పేలడం సబబు కాదన్నారు. ఇకనైనా తమ స్వచ్ఛమైన అధినేత నిమ్మలపై బురద చల్లే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. పాలకొల్లు నియోజకవర్గం లో అభివృద్ధి కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంటే కేవలం ఓర్వలేకే తప్పుడు విమర్శలు చేస్తున్నారని పెద్దిరాజు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## పాఠశాల విద్యార్థుల చెస్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఆర్డిఓ దాసిరాజు




**నరసాపురం,మేజర్‌న్యూస్ :** జిల్లా పాఠశాల విద్యార్థుల చెస్ టోర్నమెంట్ -2025 శనివారం స్థానిక సంసిద్ధ్ టాటా ఇంప్రింట్స్ పాఠశాల లో విజయ వంతంగా నిర్వహించారు. జిల్లా నలు మూలల నుండి వచ్చిన యువ చెస్ ప్రతిభావంతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో పోటీ స్ఫూర్తిని, వ్యూహాత్మక ఆలోచనలను ప్రోత్సహించింది. ఈ కార్యక్రమాన్ని ఆర్డిఓ దాసి రాజు ప్రారంభించి, పిల్లలలో మైండ్ స్పోర్ట్స్‌ను ప్రోత్సహిస్తున్నం దుకు నిర్వాహకులను అభినందించారు. జిల్లా చెస్ సంఘం అధ్యక్షుడు కిషోర్ ప్రత్యేక అతిథిగా హాజరై, విద్యార్థులు చెస్ పట్ల నిబద్ధత, ఆసక్తితో ముందుకు సాగాలని అన్నారు. సంసిద్ధ్ టాటా ఇంప్రింట్స్ పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గ లావణ్య ఈ కార్యక్ర మానికి అధ్యక్షత వహించారు. ఈ టోర్నమెంట్ ద్వారా జిల్లాలోని అభివృద్ధి చెందుతున్న చెస్ ప్రతిభను గుర్తించడానికి వేదికగా ఏర్పడ్డది.

## ప్లాస్టిక్ కవర్లు వద్దు.. పేపర్ కవర్లు ముద్దు :ఎంపీడీఓ భార్గవి



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ కవర్లువద్దు పేపర్‌కవర్లు ముద్దుఅని ఎంపీడీఓ భార్గవి తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన ఆగిరిపల్లి పెద్దకోట సెంటర్ నుండి బస్టాండ్ ఆవరణ వరకు శనివారం గ్రామ సర్పంచ్, టీడీపీ నాయకులు,పలు అంగన్వాడీమహిళలు, సచివాలయ సిబ్బంది ప్లాస్టిక్ వద్దు పేపర్ కవర్ల ముద్దు అంటూ నినాదాలు చేస్తూ, ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, పరిసరాల పరిశు భ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. నేల కాలుష్యంతో కీలక భూమిక పోషిస్తున్న ప్లాస్టిక్ సంచులు మానవాళికి పెను సవాల్ విసురుతున్నాయని,అటు మూగజీవాల ప్రాణాలను సైతం హరిస్తున్నాయని, ఇదే కొనసాగితే రానున్న భవిష్యత్ తరాలు అనారోగ్య సమాజంలో జీవించాల్సిన దుస్థితి ఏర్పడుతుందని అన్నారు.ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నా యంగా గోనె (జూట్) సంచుల వాడకం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చవటపల్లి లక్ష్మీ విక్టర్ బాబు,ఈవోపీఆర్డీ కె.ఆనంద్ కుమార్, గ్రామపం చాయతీ వార్డుసభ్యులు, అంగన్వాడీ మహిళలు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుతూ రుద్రం కోట గ్రామంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో బాగంగా శనివారం ర్యాలీ,మాన వహారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ప్రధాన కార్యదర్శి సారే బాబ్జీ మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచుల వలన పర్యావరణ కాలుష్యం జరుగుతోందని ప్లాస్టిక్ ను బహిష్కరించాలని కోరారు. ఇళ్ళ ఆవరణలో నీటి గుంతల వలన దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని ఫలితంగా రోగాలకు ఆస్కారం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కె. వేంకటేశ్వర రావు, ఉపాధి హామీ పథకం సిబ్బంది,సచివాలయం సిబ్బంది,టీడీపీ నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం





**టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు**

**ఉండి,మేజర్‌న్యూస్ :**రాష్ట్ర అభివృద్ధి కూటమి లక్ష్యమని, అభివృద్ధి ం సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివి అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు, వెలివర్రు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప సభాపతి, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు ఆదేశాల మేరకు ఉండి మండలం వెలివర్రు గ్రామంలో శనివారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందాయ లేవా కూటమి ప్రభుత్వం పరిపాలన ఎలా ఉంది అని తెలుసుకొని ప్రజల మనోభావాలను అడిగి తెలుసుకొని నేటితో వెలువర్రు గ్రామంలో సర్వే నూరు శాతం పూర్తి చేశారు. ఈ సందర్భంగా పొత్తూరి వెంకటేశ్వరరాజు, ప్రసాద్ రాజు మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాలకు కూడు గూడు ,గుడ్డ, అనే నినాదంతో స్థాపించిన పార్ట తెలుగుదేశం పార్టీ అని, పార్టీ ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతుందని వారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని గతంలో ఐదు సంవత్సరాల కాలం అభివృద్ధి జరగక నిరుద్యోగులకు ఉపాధి లేక రాష్ట్రం అప్పులు ఊబిలో కూరుకు పోయిందని వారు విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన సంవత్సర కాలంలోనే ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు పరుస్తూ నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం పరిశ్రమలను తీసుకువస్తూ రాజధాని అమరావతిని పునః నిర్మాణం చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని వారు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నిరంతరం ప్రజా శ్రేయస్ కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో నందమూరి తారక రామారావు పరిపాలన సాగించారని అదే నినాదాన్ని కూటమి ప్రభుత్వం అమలుపరుస్తూ ముందుకు సాగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు, క్లస్టర్ ఇంచార్జి గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ, గ్రామ ఉపసర్పంచ్ ముదునూరు శ్రీనివాసరాజు, బూత్ కన్వీనర్ శివాజీ రాజు, నీటి సంఘం డైరెక్టర్ ముదునూరి వెంకటపతి రాజు, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు కలిదిండి వెంకట కృష్ణంరాజు , నీటి సంఘం డైరెక్టర్లు గాది రాజు సుబ్రమణ్యం రాజు, కొత్తపల్లి ఆంజనేయరాజు, రుద్రరాజు శ్రీనివాసరాజు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి సానబోయిన వీర రాఘవులు, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు, బిరుదుకోట శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కల్లేపల్లి సతీష్ రాజు, వర్రె సముద్రమూర్తి, నడింపల్లి అర్జున రాజు, దేవస్థానం మాజీ చైర్మన్ ముదునూరి రంగరాజు, పెనుమసాలంక ప్రసాద్ రాజు, ఒనిమ మురళీకృష్ణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ మోసాలు, డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన






**కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ భీమారావు, డి.ఎస్.పి,సీఐ**

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెంలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ మోసాలు, డ్రగ్స్ పై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేకంగా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా డి.ఎస్.పి డి. విశ్వనాథ్,సిఐ ఆది ప్రసాద్, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, ఎస్సై బాదం శ్రీనివాస్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆదిత్య ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ డైరెక్టర్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "సైబర్ నేరాలు, డ్రగ్స్‌వంటి అంశాలపై ప్రతి విద్యార్థిలో అవగాహన ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ పి.ఎల్. సరోజ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ కుటుంబం పట్ల బాధ్యతగా ఉండాలి. మొబైల్ వాడకంలో జాగ్రత్తలు పాటించాలి. డి.ఎస్.పి డీ.విశ్వనాథ్ మాట్లాడుతూ ఈరోజుల్లో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయి. ఎలాంటి మోసాలు జరిగినా భయపడకుండా వెంటనే 1930 లేదా 1972 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అడిషనల్ ఎస్పి భీమారావు మాట్లాడుతూ ఈగల్ గ్రూప్ అనే స్పెషల్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని చూస్తున్నాం. ఇందులో పోలీస్ డిపార్ట్‌మెంట్, ఫ్యాకల్టీ, స్టూడెంట్స్ కలిసి పనిచేస్తారు. ఇది సైబర్ క్రైమ్, డ్రగ్స్ లాంటి సమస్యలను ముందుగానే గుర్తించి నివారించడంలో సహాయపడుతుందని తెలిపారు. విద్యార్థులు కళాశాల సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

# పేద వర్గాలకు న్యాయపరమైన అవగాహన కల్పించాలి

**న్యాయమూర్తి వాసంతి**




**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ప్రవేశపెట్టిన "జాగృతి"పథకం (న్యాయ అవగాహన గ్రామీణ స్థాయిలో సమాచార, పారదర్శకత కార్యక్రమం). ఈ పథకం ద్వారా, సమాజంలోని బలహీన వర్గాలకు న్యాయపరమైనఅవగాహనకల్పించడం, పారదర్శకతను పెంపొందించడమే లక్ష్యంగా భావించాలని, జాగృతి యూనిట్ సభ్యులకు 10వ అదనపు జిల్లా న్యాయమూర్తి, చైర్ పర్సన్ ఎ.వాసంతి తెలిపారు. శనివారం"దిశానిర్దేశ కార్యక్రమం" నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఎ.వాసంతిమాట్లాడుతూ "అన్ని శాఖల నుండి అధికారులను సమన్వయ పరుచుకుంటూ అట్టడుగున వున్న ప్రజల వరకూ న్యాయ సేవలు, న్యాయ సేవా పథకాలు, అందేలా చర్యలు తీసుకోవడమే జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన "జాగృతి" పథకం ముఖ్యోద్దేశమని అన్నారు. అందుకు అనుగుణంగా సంస్థ ఆధ్వర్యంలో ఆయా మారుమూల ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించి ప్రజలను ఉచిత న్యాయ సేవలు గురించి వివరించాలన్నారు. ఈ సమావేశాల్లో జాగృతి టీం సభ్యులు భాగస్వామ్యం కావాలని" అన్నారు.

ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు జి.గంగరాజు, ఆర్. వరలక్ష్మి, ఎస్. రాజ్య లక్ష్మి, జాగృతి టీం సభ్యులు ఆర్.డి.వో.దాసిరాజు, పట్టణ సి.ఐ యాదగిరి, ప్యానల్ న్యాయవాదులు శిరీష, ఆనంద్ బాబు, రైల్వే స్టేషన్ ఇన్చార్జి మేనేజర్ రామారావు, బ్యాంక్ అఫ్ బరోడా చీఫ్ మేనేజర్ జ్యోతిర్మయి,హెడ్ పోస్టాఫీస్ అధికారి కె.ఎస్.మూర్తి, ఎం.పీ.డి.వో రామకృష్ణంరాజు,డిపో మేనేజర్ సుబ్బన్న రెడ్డి,పారా లీగల్ వాలంటీర్లు విజయ్ కుమార్, రాంబాబు, వరలక్ష్మి, ప్రతిభ, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాతకు శాఖంబరి అలంకరణ, ఆషాడ సారే సమర్పణ

**ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు చలువాది వెంకటరత్నం**





**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి గ్రామంలో శనివారం కనకదుర్గ అమ్మవారి అంశంలో ఒకరైన వాసవి మాతకు ఆగిరిపల్లి వాసవి మహిళా మండలి, ఆర్య వైశ్య మహిళలు ఆషాడ సారె సమర్పించినట్లు ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు చలువాది వెంకటరత్నం తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ ఆర్యవైశ్య మహిళా మణులు అందరూ సారెతో ఊరేగింపుగా స్థానిక పేర్ల సోమేశ్వరావు ఆర్య వైశ్య కళ్యాణ మండపములో అమ్మవారికి విశేష పూజానం తరం శారె సమర్పించారని,అమ్మవారిని శాకాంబరి మాత గా ప్రత్యేక అలంకరణ చేసి, ప్రత్యేక పూజలు చేసి అష్టోత్తరం,లాలితాసహ స్రనామం చదివి కుంకుమ పూజ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి నాళ్ళ చినసత్యం, మహిళా మండలి అధ్యక్షురాలు చలవాది శైలజ, మండల తెలుగుదేశం నాయకులు మడుపల్లి గోపాల్ కృష్ణ కుమార్, యండూరు శివరాం మరియు మహిళామణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నియంత్రణతో స్వచ్ఛమైన సమాజ నిర్మాణం



**బుట్టాయగూడెం,మేజర్ న్యూస్:**ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించి, స్వచ్ఛమైన సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛఆంధ్ర ఏర్పాటు చేయడం జరిగిందని ఐటీడీఏ పీవో శ్రీరా ములు నాయక్ తెలిపారు. మండలంలోని కోట రామచ ంద్రప ురం ఐ.టి.డి.ఏ వద్ద స్వచ్ఛ ఆంధ్రస్వర్ణ ఆంధ్ర కార్యక్ర మాన్ని శనివారం నిర్వహించి పరిసరాల్లోని ప్లాస్టిక్ వస్తువులను తొలగి ంచారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో శ్రీరాములు నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ప్రత్యా మ్నాయ వస్తువులను వాడాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వ్యర్థాలను లేకుండా చేస్తే కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఆయన అన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం,దాని వల్ల భవిష్యత్ తరాలకు ఎదురయ్యే సవాళ్లను వివరించారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర ప్రతీజ్ఞ చేసారు. ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలందరు తగ్గించడం వలన పర్యావరణాన్ని కాపాడుకోగాలమని తెలియజేశారు.

## కన్నాపురంలో ఆక్రమణలు తొలగిస్తున్న అధికారులు



**కొయ్యలగూడెం రూరల్, మేజర్‌న్యూస్:**రహదారుల వెంబడి ప్రభుత్వ స్థలాలలో ఉన్న ఆక్రమణలను శనివారం ప్రభుత్వ అధికారులు తొలగించారు. కొయ్యలగూడెం మండలంలోని కన్నాపురం గ్రామంలో బుట్టాయి గూడెం వెళ్లే ప్రధాన రహదారి రోడ్డు లోని సొసైటీ పెట్రోల్ బంక్ పక్కన ఉన్న 25 సెంట్లు ప్రభుత్వ స్థలంలో గ్రామానికి చెందిన పల్లెపు వెంకన్న గత కాలం నుండి ఆక్రమించుకుని అక్కడ శాశ్వత కట్టడాలను కట్టి షాపులుగా నిర్మించి ఇతరులకు అద్దెకి ఇస్తూ చేస్తున్నాడని ప్రజలు అంటున్నారు, అదే ప్రభుత్వ స్థలాన్ని ఆనుకుని గ్రామానికి చెందిన అల్లూరి సత్యనారాయణ అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించగా, వెంకన్న అక్రమించుకుని నిర్మించిన టువంటి రేకుల షెడ్డును గుర్తించి ఆక్రమణలను తొలగించాలని హైకోర్టు నుండి ఆదేశాలు రావడంతో తహ సిల్దార్ నాగరాజు,ఎన్ హెచ్ జేఈ ఖాజా అహ్మద్, ఎస్సై చంద్రశేఖర్, సీఐ బాల సురేష్ బాబు పోలీస్ సిబ్బందితో, రెవెన్యూ సిబ్బందితో కలిసి జెసిబిల సహాయంతో ఆక్రమణలను తొలగించారు.

# కనకాయలంక బ్రిడ్జి నిర్మాణానికి రూ.23 కోట్లు మంజూరు

– మంత్రి నిమ్మల చిత్రపటానికి పాలాభిషేకం



**యలమంచిలి,మేజర్ న్యూస్:**మండలంలోని కనకాయలంక గ్రామ కాజ్‌వేపై బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు కృషితో రూ.23కోట్లు మంజూరు కావడంతో కనక్కాయలంక, పెదలంక గ్రామ ప్రజల్లో ఆనందోత్సాహాలు వెల్లి విరిసాయి. బ్రిడ్జి నిర్మాణానికి భారీగా నిధులు మంజూరు చేయడం పట్ల మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కు కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం కనక్కాయలంక గ్రామంలో కూటమి నాయకుల సారథ్యంలో మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు ముస్కుడి రాంబాబు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎవరి వల్ల కాని కాజ్వేపై బ్రిడ్జి నిర్మాణం మంత్రి నిమ్మల వల్లే సాధ్యమవుతుందనేదీ అందరికీ తెలిసిందే అన్నారు. గ్రామ ప్రజలు ఎల్లవేళలా మంత్రి నిమ్మలకు రుణపడి కృతజ్ఞతగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బిజెపినాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పొందిన ఎల్.రవికుమార్



**కొయ్యలగూడెం రూరల్,మేజర్‌న్యూస్:** కన్నాపురం పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి గ్రామ అభివృద్ధికి కృషి చేసినటువంటి ఎల్ రవికుమార్ డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పొందినందుకు ఎంతో సంతోషంగా ఉన్నదని గ్రామసర్పంచ్ ఉప్పల పద్మావతి ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ గ్రామంలో ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి, డ్రైనేజీలు యందు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు సీల్డ్ తీసి శుభ్రం చేయించడం, గడిచిన వేసవికాలంలో కన్నాపురం ప్రజలకు త్రాగునీరు సమస్య రాకుండా ప్రత్యేక దృష్టి పెట్టడమైనది కొంతకాలంగా బిల్ మిల్ రోడ్డు యందు వీధి దీపాలు లేక అదే రోడ్లు ఉన్నటువంటి సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో చదువుకునే విద్యార్థులు రాత్రి యందు చీకట్లో ట్యూషన్లకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారని తెలియగానే బోర్డు తీర్మానంతో లైట్లు వేసి సమస్యను పరిష్కరించారని అన్నారు. పంచాయతీ బోర్డు తీర్మానంతో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని అభివృద్ధి చేయడమైనదని, గ్రామంలో ఎంజిఎన్ఆర్ నిధులతో సుమారు కోటి రూపాయల వ్యయంతో సిసి రోడ్లు నిర్మించడమైనదని పలువురు తెలిపారు. వివిధ ప్రాంతాలలో వేసవికాలంలో పశువులకు దాహం తీర్చుటకు నీటి తొట్టెల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. గ్రామ అభివృద్ధికి ఉన్నతాధికారులను పంచాయతీ పాలకవర్గాన్ని సమన్వయం చేస్తూ సంక్షేమ పథంలో నడిపించినందుకు రవికుమార్ ను పలువురు అభినందించారు.

## నెగ్గిపూడి,జుత్తిగలో స్వచ్ఛత ర్యాలీ



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** గ్రామంలో స్వచ్ఛమైన పరిసరాల కోసం పంచాయతీతో అందరూ సహకరించాలని జుత్తిగ గ్రామ సర్పంచ్ తమనంపూడి వీర్రెడ్డి అన్నారు. శనివారం పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలో వివిధ ప్రాంతాల్లో స్వచ్ఛత ర్యాలీ జరిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ జి.వెంకటేశ్వరరావు, కార్యదర్శి గుడిమెట్ల సుబ్బలక్ష్మి, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ ప్రశాంత్ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ కర్రి శ్రీవల్లి, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.కాగా మండలంలోని నెగ్గిపూడి గ్రామ పంచాయతీ పరిధిలో స్వచ్ కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి ధనలక్ష్మి, కూటమి పార్టీల నాయకులు, పంచాయతీ కార్యదర్శి గుత్తికొండ వెంకటేశ్వర్లు, సచివాలయం సిబ్బంది, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ బాలికల హాస్టల్ విద్యార్థినులకు శక్తి యాప్‌పై అవగాహన



**ఆగిరిపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి బీసీ హాస్టల్లో శనివారం విద్యార్థినీ లకు యాంటీ ర్యాగింగ్, సైబర్ నేరాలు,సోషల్ మీడియా ప్రమాదాలు వంటి అంశాలపై ఎస్ఐ కె.శుభ శేఖర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ర్యాగింగ్ వల్ల మనోవేదన, ఆత్మహత్యల వరకు దారితీసే ప్రమాదం ఉందని, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేర్చేలా చదువుపై దృష్టిపెట్టాలన్నారు.సైబర్ నేరాలపై చైతన్యం కల్పిస్తూ,ఫేక్ జాబ్ ఆఫర్లు, లోన్ యాప్‌లు, డిస్కౌంట్ స్కామ్‌లు, ఏటీఎం కార్డ్ క్లోనింగ్, ఫేస్‌బుక్ వేధింపులు, ఫోన్ నంబర్ల దుర్వినియోగం అని తెలిపారు. పోక్సో యాక్ట్, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిపిస్తూ, వ్యక్తిగత సమాచారం/ఫొటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దని, ఇంటర్నెట్‌ను సమాచార సాధనంగా మాత్రమే వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ బాలికల హాస్టల్ అధికారులు మరియు విద్యార్థినీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం - అభివృద్ధితో పాటు పార్టీ అభివృద్ధికి కృషి

– జనసేన అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ వెల్లడి



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ప్రజల సంక్షేమం అభివృద్ధితోపాటు జనసేన పార్టీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి, పోలవరం నియోజకవర్గ అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ పేర్కొన్నారు. శనివారం జీలుగుమిల్లిలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన నాటినుండి ప్రజల సంక్షేమం అభివృద్ధికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ముందుకు దూసుకుపోతున్నా పార్టీని అభివృద్ధి చేయడంలో వెనకబడటం వాస్తవమని అన్నారు. సెప్టెంబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా నూతన కమిటీలను నియమించి పార్టీని అభివృద్ధి చేస్తూ బలోపేతం చేయనున్నట్లు వెల్లడించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనకున్న పంచాయతీరాజ్ శాఖ ను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని దేశంలో ఎక్కడా లేనివిధంగా చెత్త ద్వారా సరుకులు పంపిణీ అనే నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు వెల్లడించారు. తన శాఖలో ప్రతి చిన్న సందర్భాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వారి శాఖలో ఎన్నో వినూత్న మార్పులు తీసుకొచ్చారని రేషన్ షాపుల వద్ద కేవలం బియ్యం పప్పులే కాకుండా మినీ సూపర్ మార్కెట్ ను తయారు చేసేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గోదావరి తీర ప్రాంతంలో టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. యంగ్ అండ్ డైనమిక్ లీడర్ పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారని గుర్తు చేశారు. ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బాలరాజుపై కొందరు తప్పుడు నిందలు వేసి ప్రసారం చేస్తూ సునకానందాన్ని పొందుతున్నారని ఆరోపించారు. అటువంటి వారికి చట్టం తన పని చేస్తుందని అన్నారు.

## ఏఎంసీ చైర్మన్‌కు సత్కారం



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** రాయల్ క్లబ్ సభ్యులు జక్కం శ్రీమన్నారాయణ నరసాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా రాయల్‌క్లబ్ ఉపాధ్యక్షులు పోలిశెట్టి గణేశ్వర రావు, సెక్రెటరీ ఆరేటి మృత్యుంజయ రావు, ట్రెజరర్ వినుకొండ నానాజీ రాయల్ క్లబ్ సభ్యులు పోలిశెట్టి సర్వేశ్వరరావు లు జక్కం శ్రీ మన్నారాయణ దంపతులను సత్కరించారు. శనివారం జక్కం నివాసంలో కలిసి ఈ సత్కారం చేశారు.

## లింగపాలెంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర





**లింగపాలెం,మేజర్ న్యూస్:** లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామపంచాయతీలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం డిప్యూటీ ఎంపీడీవో ఏ సుందరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించాలని, అలాగే చెత్త సేకరణ విషయంలో తడి పొడి చెత్తను వేరు చేసి హరిత రాయ బార్లకు అందించాలని, ఐవిఆర్ఎస్ కాల్స్‌పై ప్రజల్లో అవగాహన తీసుకురావాలని ,అదేవిధంగా స్వచ్ఛ సర్వేక్షన్ 2025 కార్యక్రమంలో భాగంగా ప్రజల అభిప్రాయం తెలియజేయాలని కోరారు. పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలికి ప్రకృతి కాపాడాలని భవిష్యత్తు భావితరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలని స్లొగన్స్ అందరూ కలిసి ప్లాస్టిక్ గత సమాజాన్ని నిర్మించాలని ప్రతిజ్ఞ చేశారు.ప్లాస్టిక్ నిషేధం ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ వంటి పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వరాజ్యలక్ష్మి, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ఎస్ ప్రభుదాస్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెనుగొండ సొసైటీ,అధ్యక్షులుగా నక్క వేద వ్యాస శాస్త్రి



**పెనుగొండ,మేజర్ న్యూస్ :** ఆచంట నియోజకవర్గం పెనుగొండ ఒకప్పటి నియోజకవర్గం ప్రస్తుతం ఆచంట నియోజకవర్గం. అప్పటి నుండి ఇప్పటివరకు తన నమ్మిన సిద్ధాంతాల కోసం సిద్ధాంతాలకు కట్టుబడి మాటమీద నిలబడి మనస్తత్వం. అందరికీ ఆప్తుడిగా ఆవదలో సహోదరుడిగా,అందరి మన్ననలు పొందుతూ తనదైన ముద్రతో అందరి మధ్యలో అందరి హృదయాల్లో ఒక్కడిగా ఉన్న మంచి వ్యక్తి. పెనుగొండ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా ఎన్నిక కాబడడం ఆయన ఎన్నిక పట్ల పలువురు సీనియర్ నాయకులు ప్రజలు అభిమానులు పెద్ద సంఖ్యలో అభినందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నాపై శాసనసభ్యులు ఉంచిన నమ్మకంతో కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా నాకు ఈ అవకాశం ఇచ్చి పెద్దలు పూజ్యులు ఆచంట శాసన సభ్యుడు పితాని సత్యనారా యణకి పెనుగొండ గ్రామంలో ఉన్న సీనియర్ నాయకులకు. కూటమి నాయకులకు రైతులకు సొసైటీ సిబ్బందికి తన ఎన్నిక పట్ల అభినందనలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి శాస్త్రి కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్కూల్ బస్సు డ్రైవర్లకు జాగ్రత్తలపై పోలీసుల అవగాహన





**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** విద్యార్థిని విద్యార్థులను తరలించే పాఠశాల,కాలేజీ బస్సుల డ్రైవర్లకు రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి జంగారెడ్డిగూడెం నుండి ఎస్పి యు రవిచంద్ర చింతలపూడి సిఐ క్రాంతి కుమార్ అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల పై జంగారెడ్డి గూడెం డిఎస్పీ యు.రవిచంద్ర శనివారం చింతలపూడి సర్కిల్ ఆఫీస్‌లో చింతలపూడి, ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న పాఠశాలలు, కాలేజీలకు విద్యార్థులను రవాణా చేసే బస్సుల డ్రైవర్లకు రహదారి ప్రమాదాల నివారణ కొరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్,ఎస్ఐ సతీష్ కుమార్ డ్రైవర్లకు రోడ్డు భద్రతా నిబంధనలు,ట్రాఫిక్ రూల్స్, విద్యార్థుల రక్షణకు పాటించ వలసిన జాగ్రత్తలు, వాహన పరిస్థితిని ముందుగానే పరిశీలించాల్సిన అవసరం, వేగం నియంత్రణ వంటి అంశాలపై విపులంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో పలువురు స్కూల్ బస్సు డ్రైవర్లు పాల్గొని సాంకేతికంగా తమ సందేహాలను వ్యక్తీకరించి, స్పష్టత పొందారు.

# ద్వారకాతిరుమలలో 'స్వర్ణాంధ్ర -స్వచ్ఛంధ్ర' కార్యక్రమం




**ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల ప్రకారం "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాలలో భాగంగా జిల్లా కలెక్టర్ వారి ఉత్తరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి ఏలూరు ప్రాంతీయ కార్యాలయం వారి పర్యవేక్షణలో ద్వారకా తిరుమలలోని బస్టాండ్,స్వామివారి కళావేదిక వద్ద ఎం ప్రశాంత్ కుమార్ కళాజాత బృందంచే కళాజాత కార్యక్రమం నిర్వహించారు.

ఇందులో భాగంగా ప్రజలకు పరిసరాల, పరిశుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను అరికట్టుట, ఆరోగ్య విషయాలు, మొక్కల పెంపకం, దోమల నివారణ,ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టాలని అంశంపై కళాకారులు పాటల ద్వారా వీధి నాటికల ద్వారా అవగాహన కల్పించి ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి జిల్లా ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, సిబ్బంది,దేవస్థాన అధికారులు పాల్గొని ఉన్నారు.కళాజాత బృందం కళాకారులు ఎం ప్రశాంత్ కుమార్ ఎం తిరుపతి కుమార్ పాల్గొన్నారు.

# జ్యూట్ బ్యాగులను పంపిణీ చేసిన ఎక్సైజ్ అధికారులు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం నివారించి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఆఫీసర్ ఆవులయ్య అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్ద రైల్వే స్టేషన్ రోడ్డులో ఎక్సైజ్ అధికారులు నో ప్లాస్టిక్ యూస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ నిర్వహించాలని వారంతా ప్రమాణం చేశారు అనంతరం స్థానికులకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐలు ధనరాజు శ్రీకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉంగుటూరు మండలంలో జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన





**ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై చర్యలు తీసుకోవలసిన బాధ్యత సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. ఉంగుటూరు మండలంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుతో కలిసి సుడిగాలి పర్యటన చేసి వివిధ కార్యక్రమాలలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలో ఉన్న పిల్లలను పలకరించారు. వారితో రైమ్స్ పాడించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే పోష్టికాహారం గురించి కేంద్రానికి వచ్చిన తల్లులను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలోని 5 సంవత్సరాల పిల్లలు తప్పనిసరిగా పాఠశాలలో చేరేవిధంగా అంగన్వాడీ సిబ్బంది పర్యవేక్షించాలన్నారు. గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహార లోపం లేకుండా అంగన్వాడీ సిబ్బంది చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రం ఆవరణలో కూరగాయల మొక్కల పెంపకాన్ని పరిశీలించి, సిబ్బందిని అభినందించారు. అనంతరం చేబ్రోలు మండల పరిషత్ ఉర్దూ పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు వయస్సుకు తగ్గట్టుగా విద్యా సామర్థ్యాన్ని కలిగివుండేలా బోధనా చేయాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన తయారీ వంట శాల, టాయిలెట్లను కలెక్టర్,ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం నారాయణపురం ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘంలో ఎరువుల గోడౌన్‌ను కలెక్టర్, ఎమ్మెల్యేలు పరిశీలించారు. రికార్డులను పరిశీలించి, ఎరువులు అక్రమంగా తరలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నారాయణపురంలో గోదావరి నదిపై మరమ్మత్తులకు గురైన వంతెనను కలెక్టర్, ఎమ్మెల్యేలు పరిశీలించారు. అనంతరం నారాయణపురం, తాళ్లపురం రోడ్డు ని పరిశీలించి, పనులను వెంటనే పూర్తి చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిపిఓ కె.అనురాధ, డీఈఓ వెంకట లక్ష్మమ్మ, వ్యవసాయ శాఖాధికారి హబీబ్ భాషా, తహసీల్దార్ పూర్ణ ప్రసాద్, ఎంపిడిఓ జి. రాజ్ మనోజ్ , పంచాయతీ సర్పంచ్ శ్రీనివాస్, సర్పంచ్ లక్ష్మి సునీత, ఉప సర్పంచ్ దుర్గ భవాని, ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది ప్రభృతులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి




**నూజివీడు,మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూజివీడు మండలంలో మద్దాయి కుంట గ్రామంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రధానోపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర నిర్వహించాలని, విద్యార్థులను, ప్రజలను, అవగాహన పెంపొందించే అందుకు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ, గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వ్యతిరేకంగా, మొక్కలు పెంచాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, మంచి ఆరోగ్య వాతావరణాన్ని పెంపొంది ంచుకో విద్యార్థులు నినాదాలతో నిర్వహించడమైనది.

# ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి - పర్యావరణాన్ని రక్షించాలి

- ఈవో ఎన్ వి సత్యనారాయణమూర్తి





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర స్వచ్ఛంద" కార్యక్రమాన్ని చిన్న వెంకన్న ఆలయ సాంస్కృతిక వేదిక వద్ద శనివారం ఉదయం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎన్వి సత్యనారాయణమూర్తి పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించాలని భక్తులకు, వ్యాపారస్తులకు సూచించారు.అలాగే ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. దేవస్థానం ఆవరణలో వ్యాపారస్తులకు ప్లాస్టిక్ నిషేధంపై అధికారులు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ క్రమంలో డిప్యూటీ ఈవో భద్రయ్య, ఏ,ఈ ఓ నటరాజరావు,రమణ రాజు,డిఈ సూర్యనారాయణ, సూపరింటెండెంట్ నగేష్, సుబ్రహ్మణ్యం, ఆలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర




**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెలలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగా శనివారం నాడు ప్లాస్టిక్ నిర్మూలన పై 15 గ్రామ పంచాయతీలలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కివ్వాక గ్రామపంచాయతీ స్పెషలాఫీసర్ వీరస్వామి మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ర్యాలీలు నిర్వహించడం జరిగిందని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకుండా ఉంటేనే భవిష్యత్తు తరాలకు మంచి జరుగుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మడివి రాజులు పంచాయతీ కార్యదర్శి గణేష్ ఎం ఆర్ సి రమేష్ వివిధ శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది.

# ప్రతి కార్యాలయాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దండి

**– జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి**




**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రతి కార్యాలయాన్ని దానితో పాటు జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఏలూరు కలెక్టరేట్ ఆవరణలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన" పై నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి నాంచారయ్య, పలు విభాగాల్లో సూపర్డెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు, అనంతరం జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ మానవాళి మనుగడకు ప్లాస్టిక్‌ను నిర్మూలించడం ఎంతో ముఖ్యం అన్నారు. ప్రధానంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడడం ఆపి జూట్ బ్యాగులను వినియోగించాలన్నారు.

ప్రతి ఒక్కరూ షాపింగ్ కు వెళ్ళినప్పుడు ప్లాస్టిక్ కవర్ల బదులు జూట్ బ్యాగ్ లను వాడాలన్నారు.అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ప్లాస్టిక్ నిర్మూలన – జూట్ బ్యాగుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.అంతకు ముందు స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 'స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలనపై నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కలెక్టరేట్లోని అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పోతురాజు, జి.వి.శేషగిరి,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి కృషి



**– కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జనసేన పార్టీ పట్ల మత్స్యకారులకు ఎనలేని ఆదరణ ఉందని, కాకినాడ జిల్లాలో మత్స్యకారుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. తొండంగి మండలంలో మత్స్యకార గ్రామమైన ఎల్లయ్యపేటలో సామాజిక భవనానికి ఎంపీలాడ్స్ నిధులు రూ.40 లక్షలు కేటాయించిన సందర్భంగా మత్స్యకార సంఘాల నాయకులు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. వేట విరామ సమయంలో మత్స్యకార కుటుంబాలకు ఆదుకునేందుకు మత్స్యకార భరోసా పథకం కింద కుటుంబానికి రూ.20 వేలు అందిస్తున్నామని తెలిపారు. కాకినాడ జిల్లాలో అర్హత కల్గిన 24,769 మంది లబ్ధిదారులకు 20 వేల చొప్పున 49.53 కోట్లు అందించామని తెలిపారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కోతకు గురవుతున్న ఉప్పాడ తీర ప్రాంతాన్ని రక్షించేందుకు శాశ్వత ప్రాతిపదికన రూ.323 కోట్లతో రక్షణ గోడ నిర్మించేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసిందన్నారు. కాకినాడ జిల్లాలో మత్స్యకార గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లయ్యపేట గ్రామస్తులు విజ్ఞప్తి మేరకు ఎంపీ లాడ్స్ నిధులతో గ్రామంలో నిర్మించనున్న సామాజిక భవనానికి అదనపు నిధులు మంజూరు చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

---

# బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రాలు




**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారతదేశంలో బ్యాంకుల జాతీయాకరణ 56వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఏలూరు పట్టణంలో జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రాలు నిర్వహించారు. ఏలూరులోని పరివర్తన్ స్పెషల్ స్కూల్‌లో సామాజిక గుర్తింపు కార్యక్రమాల్ని నిర్వహించారు.విద్యార్థులకు పెన్, పెన్సిల్, షార్పెనర్, ఎరేజర్ మొదలైన స్టేషనరీల పంపిణీ,పాఠశాలలోని విద్యార్థులందరికీ బ్రేక్ ఫాస్ట్ అందించడం జరిగింది.మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా బ్యాంక్ ఉద్యోగుల సమన్వయ కమిటీ అధ్యక్షులు దుగ్గిరాల శ్రీనివాస్ మోహన్,యూనియన్ బ్యాంక్ ఏలూరు జిల్లా రీజనల్ సెక్రటరీ .ఎన్ లక్ష్మణరావు ,అలాగే యూనియన్ బ్యాంక్ నాయకులు సాయికుమార్ ,చంద్రశేఖర్ ,బ్యాంక్ ఆఫ్ బరోడా నాయకులు శ్రీనివాస్ ,బ్యాంక్ ఆఫ్ ఇండియా నాయకులు సుబ్రహ్మణ్యం,తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైల్‌ను సందర్శించిన అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి



**తణుకు,మేజర్ న్యూస్ :** సబ్ జైల్ తణుకు చైర్మన్ నాలుగవ అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి శనివారం సబ్ జైలు తణుకు ను సందర్శించి అందులో వున్న రిమాండ్ ముద్దాయిలకు అందుతున్న ఆహార,వసతి, వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. తరువాత ముద్దాయిలకు అందుతున్న న్యాయ సహాయం,సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు, రిమాండ్ ముద్దాయిలు న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేక పోతే మండల న్యాయ సేవల కమిటీ తణుకు వారి ద్వారా ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని, ప్రతి ఒక్కరూ న్యాయవాదిని కలిగి ఉండాలని తెలుపుతూ, ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని, నేర ప్రవృత్తిని విడనాడాలని, కష్టపడి పనిచేసుకోవాలని, పేద ముద్దాయిలకు సంబంధించిన జిఒ 198 గురించి తెలియ చేయడం జరిగింది.మాదక ద్రవ్యాల, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు శ్రీ సాయిరాం పొతర్లంక, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి,తణుకు జైలు విజిటింగ్ న్యాయవాది కుమారి ఎస్కె.మోథీ, న్యాయవాదులు కౌర్ వెంకటేశ్వర్లు, అంగజాల అజయ్ కుమార్, జైలు సూపరింటెండెంట్ జి.మోహన రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలి : ఎమ్మెల్యే సొంగా రోషన్



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** పట్టణంలో శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. హాయిగ్రీవా, భాష్యం పాఠశాలల విద్యార్థులు పాల్గొని ప్లాస్టిక్ వినియోగానికి స్వస్థ పలికి పకృతిని కాపాడాలని భవిష్యత్తు,భావితరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలని స్లోగాన్స్ ఇచ్చారు. అందరూ కలిసి ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించాలని ప్రతిజ్ఞ చేశారు. శాసనసభ్యులు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధించడానికి అందరూ ముందుకు రావాలి అలాగే నారసంచులను ప్లాస్టిక్ బ్యాగ్స్ బదులు వాడాలని చెప్పింరు. షాపుల్లో ఎవరూ కూడా ప్లాస్టిక్ బ్యాగ్స్ ఉపయోగించరాదు అని అందరికీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్‌తో పాటు కూటమి నాయకులు,కార్యకర్తలు,విద్యార్థులు,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

**– పారిశుద్ధ్య కార్మికులకు పారితోషకం ఇచ్చిన ఎమ్మెల్యే బడేటి**





**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెలలో 3వ శనివారం పర్యావరణ పరిరక్షణ కొరకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని వంగాయగూడెంలోని 16వ డివిజన్ లో ప్లాస్టిక్ కాలుష్య నివారణపై ప్రజలు అవగాహన కల్పించేందుకు శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ హాజరయ్యారు. కార్యక్రమంలో రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్లో శానిటేషన్ వర్క్ బాగా చేసిన కార్మికులకు ఐదువేల పారితోషికాన్ని ఎమ్మెల్యే తన సొంత నిధులను అందించారు. అనంతరం మొక్కలను పంపిణీ చేశారు.

### శృంగార వల్లభ సామి వారిని దర్శించుకున్న భక్తులు

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగి ంది. ఈ సందర్భంగా కార్య నిర్వాణాధికారి వడ్డి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,48 ,230/–, అన్నదాన విరాళాల ద్వారా రూ.72,997/–లు, కేశఖండన ద్వారా రూ.4,240/–, తులాభారం ద్వారా రూ.200/– లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.23,730/–, స్వామి వారి కానుక ద్వారా రూ.1282/– మొత్తం రూ.2,50, 679/–లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది.

# ఏడాదిలో ఎన్నో సాధించాం -ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ప్రభుత్వ సలహాదారు ఎం ఏ షరీఫ్ అన్నారు. శనివారం మండలంలోని చామకూరిపాలెం గ్రామంలో మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు అధ్యక్షతన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసనమండలి మాజీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారు ఎం ఏ షరీఫ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అనేక పథకాలను, అభివృద్ధి పనులను ఏడాది కాలంలో పూర్తిచేశామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ప్రజోపయోగ పథకాల గురించి వివరించారు.

పేదలకు సంక్షేమం, మహిళలకు ఆర్థిక స్థిరత్వం, యువతకు అవకాశాలు కల్పించే విధంగా చంద్రబాబు చేపట్టిన పథకాలు రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు మాట్లాడుతూ యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించ డానికి నారా లోకేష్ చేస్తున్న కృషి, ఐటీ రంగం, నూతన పరిశ్రమలు, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల ద్వారా నూతన అవకాశాలను కలిగిస్తున్న విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు, గుబ్బల సత్య హరిచంద్ర, నాగిడి రాంబాబు,కొండేటి వెంకటేశ్వర్లు,మల్లుల పెద్దిరాజు,గుబ్బల శ్రీను,గుబ్బల దిలీప్ కుమార్, గుబ్బల రామకృష్ణ,మల్లుల శ్రీను,మల్లుల రామకృష్ణ,గుబ్బల సత్యన్నారాయణ, కవురు శ్రీను,కొండేటి నరసింహా రావు,గుంపుల ప్రభుదాశు,లక్కు వెంకటేశ్వర్లు,గుబ్బల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకులు ఐదేళ్లలో చేయని అభివృద్ధి ఏడాదిలో చేసిన కూటమి

**- మాజీ మంత్రి పితాని సత్యనారాయణ**



**పెనుగొండ,మేజర్ న్యూస్ :** వైసీపీ పాలనలో పింఛన్లు పెంపు వెయ్యి రూపాయలు పెంచేందుకు ఐదేళ్ల పాలన పట్టిందని ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఒక్క సంతకంతో పింఛన్లు పెంపు చేసిన ఘనత చంద్రబాబుదేనని మాజీమంత్రి, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పెనుగొండ మండలం వడలి, సిద్ధాంతం ,పెనుగొండ గ్రామల్లో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాలు నిర్వహించారు. ఏడాది పూర్తయిన సందర్భంగా గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సూపర్ సిక్స్ పథకాలను 95శాతం పూర్తిచేసి ఇచ్చిన హామీను నిలబెట్టుకున్న చంద్రబాబు నాయుడు అట్టడుగు వర్గాలను సంపన్నులుగా చేయాలని ఉద్దేశంతో పి ఫోర్ లక్ష్యమని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లిక్కర్ స్కాంలో సిట్ విచారణ ఎదుర్కొంటున్నారని అన్నారు. కక్షలు ,కక్షపూరిత పాలన సాగించిన వైసీపీ పాలకులు నీతులు వల్లిస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నక్క శ్యామల సోనీ శాస్త్రి ,చింతపల్లి గని రాజు, మండల అధ్యక్షులు గుత్తుల లోకేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు,కూటమి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ బృందం తనిఖీలు



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** ఆలమూరు గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025 తనిఖీ బృందం పర్యటించింది. ఈ కార్యక్రమంలో తనిఖీ అధికారులు ఎం మధుమతి (రీసెర్చ్ ఇన్వెస్టిగేటర్ (ఫీల్డ్), ఎం.సంతోష్ కుమార్ (డిస్ట్రిక్ట్ కన్సల్టెంట్ వెస్ట్ గోదావరి) పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా పరిషత్ హైస్కూల్,గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలు,స్థానిక లూథరన్ చర్చ్,అన్ని కమ్యూనిటీ టాయిలెట్‌లు,ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ పలు వీధుల్లోని డ్రైన్ అవుట్లెట్లును బృందం తనిఖీచేసి, పంచాయతీలోని అన్ని రిజిస్టర్లు పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నేలపాటి సుధారాణి, సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# చెరుకువాడలో గంజాయి విక్రయాలపై ఉక్కు పాదం మోపండి

**- మాజీ మంత్రి పితాని సత్యనారాయణ**



**పెనుగొండ,మేజర్ న్యూస్:** పెనుగొండ శివారు చెరుకువాడలో గంజాయి విక్రయాలు పేట్రేగిపోతున్నాయని వాటిపై ఉక్కు పాదం మోపాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పెనుగొండ ఎస్సై కొప్పిశెట్టి గంగాధర కు ఆదేశించారు. శనివారం పెనుగొండలోని సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గడపగడపకు కరపత్రాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంజాయి విక్రయించేవారు ఏ పార్టీ ఎవరైనా సరే ఉపేక్షించేది లేదని కఠినంగా శిక్షించి యువత భవిష్యత్తు అంధకారం కాకుండా కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గంజాయి బానిసైన యువకులు నేర ప్రవృత్తికి పాల్పడుతున్నారని స్థానికులు తెలిపారని చెప్పారు. సమాచారాన్ని సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఇటీవల పెనుగొండ గ్రామ శివారు చెరుకువాడలో ఆరు దొంగతనాలు జరిగాయని పోలీసులు వాటిపై చర్య తీసుకోవడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని స్థానికులు ఆరోపించారు. పోలీసులు గస్తే నిర్వహించాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పోలీసులకు ఆదేశించారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జెసి

రికార్డులు పరిశీలించిన పి.దాత్రిరెడ్డి





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కార్యాలయంలోని రికార్డులను, పరిశీలించి ప్రతి ఫైలును జాగ్రత్తగా భద్రపరచాలని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులలో రికార్డు రూమును జాగ్రత్తగా నిర్వహించుకోవాలన్ని సూచించారు. కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లతీఫ్ పాషా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యాన విశ్వవిద్యాలయం నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** డా.వైయస్.ఆర్.ఉద్యాన విశ్వ విద్యాలయం నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ మాసపు థీమ్ గా "ప్లాస్టిక్ కి ముగింపు" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. 120 మైకాన్ల కంటే తక్కువ బరువున్న, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, స్పూళ్లు, స్ట్రాలు, కప్పులు, ప్లేట్లు వంటి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ల వాడకంపై అవగాహన కల్పించారు. మైక్రో ప్లాస్టిక్ వాడకం వల్ల ఆరోగ్యప్రభావం పై నీటి వనరుల ద్వారా ఆహార సమస్యలు రాకుండా నిరోధించాలని వైస్ ఛాన్సలర్ డా.కె.గోపాల్ పుచించారు. అనవసరమైన ప్లాస్టిక్ వస్తువులు, ఒకసారి వాడి పారేసిన ప్లాస్టిక్ వస్తువులను నివారణ చేయాలని, ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025కి అనుగుణంగా అవసరంలేని ప్లాస్టికలను నివారించాలని సంబంధిత కాలుష్యంపై దృష్టి సాధించాలని డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎఫైర్స్ డా.సూర్య కుమరి తెలిపారు. ఈ కార్యక్రమంలో రికిస్ట్రార్ డా.బి.శ్రీనివాసులు, వరదరాజులు, ధనుంజయ, తదితరులు పాల్గోన్నారు. ఎన్ఎస్-ఎస్ వాలంటీ విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాలతో మంచి ఆకృతులు కలిగిన వస్తువులను తయారు చేశారు.

## నేడు పాలకొల్లులో జరిగే దివ్యాంగుల సహాయ పరికరాల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**యలమంచిలి, మేజర్‌న్యూస్ :** పాలకొల్లు నియోజకవర్గ స్థాయిలో ఆదివారం ఉదయం 10 గంటలకు పాలకొల్లు మున్సిపల్ కార్యాలయంలో దివ్యాంగుల పరికరాల సహాయ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు టిడిపి యలమంచిలి మండల కార్యదర్శి మామిడిశెట్టి పెద్దిరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ హాజరుకానున్నట్లు చెప్పారు. కార్యక్రమాన్ని దివ్యాంగులంతా సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పెద్దిరాజు కోరారు.